



మానేరు
# జనత®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



23.8.2026 ఆదివారం Sunday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 117 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar





# హైదరాబాద్‌లో లండన్ క్యాంపస్

**యూనివర్సిటీ ప్రతినిధుల సంసిద్ధత**

**సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సమావేశం**

**లండన్‌లో ముఖ్యమంత్రి బిజిబిజీ..**

**పలు యూనివర్సిటీలతో సంప్రదింపులు**

**కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో భేటీ**

**హైదరాబాద్లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్లు పెట్టాలని ఆహ్వానించిన సీఎం**

**పలు అంశాల్లో భాగస్వామ్యానికి కేంబ్రిడ్జ్ ఆసక్తి**

**కీలక ఒప్పందాల్లో ముందడుగు**

**లివర్పూల్ సిటీ డెవలప్మెంట్ ప్రతినిధులతో భేటీ**

**ఇంపీరియల్ కాలేజీ సందర్శన**



**జనతా న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాద్లో క్యాంపస్ ఏర్పాటుకు సంసిద్ధంగా ఉన్నట్లు సీఎం రేవంత్రెడ్డి సమక్షంలో లండన్ యూనివర్సిటీ ప్రతినిధులు నిర్ణయించారు. యూనివర్సిటీకి చెందిన వివిధ స్కూళ్లు, విభాగాల ద్వారా విస్తృతస్థాయిలో విద్యా కోర్సులు, వివిధ విద్యా కార్యక్రమాలను హైదరాబాద్లో లండన్ క్యాంపస్ అందించేలా క్యాంపస్ ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు వివరించారు. లండన్ యూనివర్సిటీకి చెందిన వివిధ విద్యా విభాగాలను

మిగతా 2 లో

### జగద్విజ్ఞాన కేంద్రంగా తెలంగాణ!

**కేంబ్రిడ్జి ప్రతినిధులతో సీఎం భేటీ**

**పలు యూనివర్సిటీలతో సంప్రదింపులు**

**కీలక ఒప్పందాల్లో ముందడుగు**

02

# దేశమంతటా వందేమాతరం

**ప్రచార కార్యక్రమానికి బీజేపీ తీర్మానం**

రెండు చరణాలకే పరిమితమన్న కాంగ్రెస్ వైఖరిని ఖండిస్తున్నాం

బీజేపీలో జెన్ జీ కమిటీ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వెల్లడి

నితిన్ నబీన్ టీంతో ప్రధాని నరేంద్ర మోడీ భేటీ



04

భారతీయ జనతా పార్టీ వందే మాతరం. గురించి అవగాహన పెంచి దాని వినియోగాన్ని ప్రోత్సహిం చేందుకు దేశవ్యాప్త ప్రచారం చేపట్టనుంది. దీనికి సంబంధిం చి శనివారం న్యూఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన కార్యాలయ కార్యనిర్వాహకుల సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఆయన తర్వాత ఈ తీర్మానాన్ని సామాజిక మాధ్యమంలో పంచు కున్నారు. సోషల్ మీడియాలో చేసిన పోస్టులో భారతీయ జనతా పార్టీ ఈరోజు ఆగస్టు 22న వందేమాతరం గౌరవం, దాని చారిత్రక వారసత్వ పరిరక్షణకు సంబంధించి ముఖ్యమై న తీర్మానం ఆమోదించిందని నితిన్ నబీన్ తెలిపారు.

# మహిళ అస్తిత్వానికి మనుస్మృతి ముప్పు

స్త్రీని మూడు పాత్రలకు పరిమితం చేయడం సిగ్గుచేటు

పడతి అంటే కూతురు, భార్య, తల్లేనా?

భారత్‌కు అతిపెద్ద బలం 70 కోట్ల నారీశక్తి.. మీరు మీకే సొంతం

పుణెలో విద్యార్థినులతో రాహుల్ గాంధీ మాటామంతీ



03




75 దేశాలకు వీసాల

# నిలిపివేత నిర్ణయం

ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం

.. వివరాలు 3లో

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

**అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు**

**హైదరాబాద్ తరహాలో హౌజింగ్ టవర్స్ నిర్మాణం**

**నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

03





# జీవో 97 రద్దు చేయాలి

**పాలిటెక్నిక్ వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు**

**సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలి**

**మంత్రిమండలి ఆమోదించిన బిల్లును ఉపసంహరించుకోవాలి**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు**

03

రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.

# మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారు

**టీపీసీసీ క్రమశిక్షణా సంఘానికి కొండా సురేఖ మరో లేఖ**

**కూతురు వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదన్న మల్లు**



టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబాన్ని కొందరు లక్ష్యంగా చేసుకున్నారన్నారు. తనను లక్ష్యంగా చేసుకొని అవమాన కరగా వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఉన్న వ్యక్తుల్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవిని కోరారు. కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానని, అయినా పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం

**ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు**



# హర్మూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

.. వివరాలు 3లో

## 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు

**భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్**



03

## సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

**కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోం**

**హెచ్చరించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

03

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

**అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు**

**హైదరాబాద్ తరహాలో హౌజింగ్ టవర్స్ నిర్మాణం**

**నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నిజామాబాద్,ఆగస్ట్ 22 :** నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడతామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తా ఇవ్వడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరియు గృహనిర్మాణ అంశాల మీద అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసేసింది. నిజామాబాద్ టౌన్ లో కూడ సుమారు 400 ఇండ్లను అసంపూర్తిగా వదిలేస్తే, ప్రజాప్రభుత్వం వచ్చాక వాటికి నిధులు కేటాయించి నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, డ్రా పద్ధతిలో అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించడం జరిగింది. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 3 కోట్ల 72 లక్షల 65 వేల చెక్కు అందజేశాము. రాబోయే 20 రోజుల్లో నిజామాబాద్ టౌన్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలు శ్రీకారం చుట్టబోతున్నాం. సొంత జాగలేని అర్హులైన నిరుపేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు. ఇక సిమెంట్ బస్తా ధర 330 వరకు ఉంది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి అది భారంగా కాకుడదు అనే ఆలోచనతో ప్రజాప్రభుత్వం సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి, ఒప్పించి 230 రూపాయలకే సిమెంట్ బస్తా అందించేలా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామం, సర్వే సందర్భంగా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నాం, వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు చేపడతాం అన్నారు. పేదలకు కేటాయించే ఇంటి స్థలాలు భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలకు గురికాకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే భూముల సర్వే నిర్వహిస్తున్నాం. నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తో కలిసి పిసిసి చీఫ్ మహేధ్ గౌడ్ పాల్గొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని పిసిసి చీఫ్ తెలిపారు. కొత్త తరగతి గదులతో విద్యార్థులకు మరింత మెరుగైన, అనుకూలమైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానుంది. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ శ్రీమతి ఉమారాణి , డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి , బొబ్బిలి రామకృష్ణ , కవిత, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

**ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గామాలు**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్‌ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ఎ÷-లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మానాలు తొలగిస్తాం

**అక్రమ నిర్మాణాదారులను ఎవ్వరినీ వదలం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతిచెందారని రంగనాథ్ తెలిపారు. బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి కొంతమంది ఫిర్యాదు చేశారని వెల్లడించారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తుల బిల్డింగ్‌ను నిర్మిస్తున్నారని వివరించారు. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోందని రంగనాథ్ అన్నారు. చుట్టుపక్కల ఉన్న భవనాలను పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తామని తెలిపారు. బిల్డర్ సాజిద్ 50 గజాల్లో భవనాలు కట్టి హాస్టళ్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాజిద్ పరారీలో ఉన్నారని చెప్పారు. 50 గజాల్లో ఈ బిల్డింగ్ నిర్మించారని వెల్లడించారు. హాస్టల్ బిల్డింగులను నిర్మించి.... రెంట్‌కు ఇస్తుంటాడని చెప్పారు. హైడ్రా ఈ ఘటన సహాయక చర్యల్లో పాల్గొంటుందని.... ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. శిథిలాల కింద అదృష్టవశాత్తూ ఇంకెవరూ ఉండకపోవచ్చని భావిస్తున్నామని రంగనాథ్ పేర్కొన్నారు. అలాగే, ఈ ఘటన గురించి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మాట్లాడారు. గతంలోనే ఈ నిర్మాణాలపై తమకు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. నాలుగు నెలల క్రితమే ఈ నిర్మాణ పనులను ఆపేసి, సీజ్ చేశామని వెల్లడించారు. మళ్లీ నిన్న వర్క్ మొదలుపెట్టారని చెప్పారు. ఈరోజు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమయ్యామని అన్నారు. ఈ లోపు ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెప్పారు. ఈ నాలాను ఆక్రమించి నిర్మాణలు చేస్తున్నారన్నారు. ఈ బిల్డింగ్ చుట్టూ చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అన్నారు. హాస్టల్ బిల్డింగ్ కోసం ఈ నిర్మాణాన్ని చేపట్టారని సృజన తెలిపారు.

# హైదరాబాద్‌లో లండన్ క్యాంపస్

మొదటి పేజీ తరువాయి




ఒకే అకడమిక్ ఫెడరేషన్గా అనుసంధానించే విధంగా ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ మేరకు లండన్ యూనివర్సిటీ సెనేట్ హౌస్లో సీఎం రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. పలు అంశాలపై లండన్ యూనివర్సిటీ ప్రతినిధు లతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎల్ఎస్ఈ), స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎసీఏఎస్)కు చెందిన ప్రతినిధి బృందాలు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. హైదరాబాద్లో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు లండన్ యూని వర్సిటీ కృషి చేస్తోందని ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు వెల్లడిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ అధికారులు కే. రామకృష్ణారావు, జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

## జగద్విజ్ఞాన కేంద్రంగా తెలంగాణ!

**కేంబ్రిడ్జి ప్రతినిధులతో సీఎం భేటీ**

**పలు యూనివర్సిటీలతో సంప్రదింపులు**

**కీలక ఒప్పందాల్లో ముందడుగు**

హైదరాబాద్ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దే కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ తరహా అంతర్జాతీయస్థాయి విద్యాసంస్థల భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్రెడ్డి కోరారు. భాగ్యనగరంలో ప్రపంచస్థాయి విద్యాసంస్థలకు ఉన్న అవకాశాలను కేంబ్రిడ్జ్ బృందానికి వివ రించారు. హైదరాబాదు ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. ఈ మేరకు బ్రిటన్ పర్యటనలో భా గంగా సీఎం రేవంత్రెడ్డి బృందం లండన్లోని కేంబ్రిడ్జ్ యూ నివర్సిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయింది. హైద రాబాద్లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్లు పెట్టాలని యూ నివర్సిటీ ప్రతినిధులను సీఎం ఆహ్వానించారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, కె. రామ కృష్ణా రావు, జయేశ్ రంజన్ తో కలిసి హైదరాబాద్లో విద్యా కార్య క్రమాలు నిర్వహించడం, సంయుక్తంగా పరిశోధనలు చేపట్ట డం, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇంక్యుటేషన్, స్టార్టప్ ల అభివృద్ధికి సహకరించడం వంటి అంశాల్లో భాగస్వామ్యానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరువర్గాలు అంగీకరించాయి. తెలం గాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగ స్వామ్య అవకాశాలపై సీఎం నేతృత్వంలోని బృందం విస్తృతంగా చర్చించింది.

**తెలంగాణతో కలిసి పని చేసేందుకు ఆసక్తి**

సీఎం రేవంత్ బృందం ఆహ్వానంపై కేంబ్రిడ్జ్ సానుకూలంగా స్పందించింది. కేంబ్రిడ్జ్ బిజినెస్ స్కూల్లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ వైర్ ప్రొఫెసర్ ప్రదీప్ ప్ర భు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట శిరీష్ గండికోట, 'ఫ్రూగల్ఐ' రో-వైర్ తెలంగాణ తో కలిసి పని చేసేందుకు ఆసరి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు ప్రత్యేకంగా సానుకూలంగా స్పందించారు.

**రెండో రోజు బిజీబిజీగా సీఎం రేవంత్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పర్యటన రెండోరోజు దిజీబిజీగా కొనసాగింది. పర్యటనలో భాగంగా లండన్లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ అభివృద్ధిపై చర్చించారు. లండన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో లివర్పూల్ సిటీ డెవలప్మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివరూల్ ఫుట్బాల్ క్లబ్కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివరూల్ ఆసక్తి చూపింది. ఈ భాగస్వామ్యాన్ని అధికా రికంగా ఖరారు చేయడానికి లివర్పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్ లో హైదరాబాద్ను సందర్శించనుంది. అదేవిధంగా లండన్లో సీఎం రేవంత్రెడ్డితో లివర్పూల్ సిటీ ఫుట్బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్పూల్ ప్రతినిధులు చర్చించారు.

**ఇంపీరియల్ కాలేజీ సందర్శన**

లండన్లోని ప్రతిష్టాత్మక ఇంపీరియల్ కాలేజీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం సలహాదారు.. ఎర్రిఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఇంపీరియల్ కాలేజ్ ధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్, స్ట్రాటజిర్ ఎంగేజ్ మెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా, ఆస్థలేషియా ప్రాంతాల సీని యర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణ, హైదరాబాద్లో షార్ట్ టర్మ్ రోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం, విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పని చేసేందుకు ఆసక్తి ఉందని వెల్లడించారు. అయితే ఈ ఏడాది డిసెంబరు 7, 8,0 తేదీల్లో హైదరాబాద్లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను కె. రామకృష్ణారావు ఆహ్వానించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ (ఫ్రైమ్-ఎస్టీరఃఎం), బిజినెస్ విద్యారంగాల్లో ఇంపీరియల్ కాలేజీ ప్రపంచంలోనే ప్రము ఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

# పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

**2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం**

**టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు**

**అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి**

**మంత్రి ఎన్ .ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్22 :** తెలంగాణకు రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి... తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను ఇక్కడే ఊహిద్దాం... ఇక్కడే ఆవిష్కరిద్దాం... ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే పారదర్శక ప్రభుత్వం ఈ నాలుగు బలమైన స్తంభాలపై తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వం కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శనివారం జరిగిన 'గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్-2026'లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. అభివృద్ధి ప్రస్థానం కేవలం గణాంకాల్లో కనిపించే ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి పునాదులు నిర్మించడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2025?26లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (ఉ÷ూఆఖ) సుమారు రూ.17.82 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో నామమాత్రపు వృద్ధి రేటు 8 శాతంగా ఉండగా, తెలంగాణ 10.7 శాతం వృద్ధి నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత శక్తికి, విస్తరిస్తున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తూ తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఎఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్?2047' దార్శనిక ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశర చేస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది కేవలం భారీ ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదని, సంపద సృష్టితోపాటు ఆ సంపద ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న సంకల్పమని వివరించారు. ఈ లక్ష్యసాధన కోసం రాష్టాన్ని పరస్పరం అనుసంధానమైన మూడు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు. టెక్నాలజీ, అత్యున్నత విలువ కలిగిన పరిశ్రమలు, సేవారంగాలకు కేంద్రంగా పట్టణ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దే అజఖీఇ, నగర పరిసర ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలను విస్తరించే ఖజఖీఇ, వ్యవసాయం, ఆహార శుద్ధి, గ్రామీణ పారిశ్రామిక రంగాలకు కొత్త జీవం పోసే ఖీంఖీఇ? ఈ మూడు ప్రాంతాలు తెలంగాణ సమగ్ర ఆర్థిక పురోగతికి పరస్పర పూరక శక్తులుగా నిలుస్తాయని వివరించారు. అభివృద్ధి హైదరాబాద్ చుట్టూ గీసుకున్న సరిహద్దుల్లో ఆగిపోకూడదు. అది ప్రతి జిల్లాకు చేరాలి... ప్రతి పట్టణాన్ని తాకాలి... ప్రతి గ్రామంలో కనిపించాలి... ప్రతి తెలంగాణ కుటుంబం జీవితంలో మార్పుగా ప్రతిఫలించాలి' అని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఆర్థికాభివృద్ధికి నిజమైన అర్థం రావాలంటే అవకాశాలు కొద్ది ప్రాంతాలకు, కొద్ది వర్గాలకు పరిమితం కాకుండా రాష్ట్రం నలుమూలలా విస్తరించాలన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సమాచార సాంకేతికత, కృత్రిమ మేధ, ఔషధ తయారీ, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు అంతర్జాతీయ కేంద్రంగా తనదైన ముద్ర వేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ బలమైన పునాదిపై సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం, ఎలక్ట్రిక్ మొబిలిటీ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో అపారమైన పెట్టుబడి అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాపార సంస్థలు తెలంగాణను కేవలం మార్కెట్‌గా కాకుండా పరిశోధన, ఆవిష్కరణ, ఉత్పత్తి, ప్రపంచ మార్కెట్లకు విస్తరణకు వ్యూహాత్మక కేంద్రంగా చూడాలని కోరారు. తాను నిర్వహిస్తున్న నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖల పరిధిని ప్రస్తావిస్తూ నీరు?వ్యవసాయం?ఆహార భద్రత?పరిశ్రమల మధ్య ఏర్పడుతున్న అనుసంధానం భవిష్యత్ పెట్టుబడులకు మరో విశాలమైన ద్వారం తెరుస్తోందని ఉత్తమ్ చెప్పారు. సాగునీటి నిర్వహణను మరింత శాస్త్రీయంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఉపగ్రహ చిత్రాలు, కృత్రిమ మేధ, డ్రోన్లు, సెన్సర్లు, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే రంగాల్లో పెట్టుబడులను తెలంగాణ స్వాగతిస్తోందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం నీటి ప్రతి చుక్కను మరింత విలువైనదిగా మార్చగలదని, రైతుకు మరింత భరోసా కల్పించగలదని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులను కేవలం ముడిసరుకుగా బయటకు పంపే పరిస్థితి నుంచి రాష్ట్రంలోనే శుద్ధి చేసి, విలువ జోడించి, బ్రాండ్‌గా తీర్చిదిద్ది, ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేసే స్థాయికి తీసుకెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు. అందుకోసం ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ చైన్లు, గిడ్డంగులు, వ్యవసాయ లాజిస్టిక్స్, ప్యాకేజింగ్, ఎగుమతుల రంగాల్లో భారీ పెట్టుబడులకు అవకాశం ఉందన్నారు. వ్యవసాయానికి పరిశ్రమను అనుసంధానించడం ద్వారా రైతుకు మెరుగైన ధర లభించడంతోపాటు గ్రామీణ యువతకు వారి ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని చెప్పారు. పెట్టుబడిదారులు హైదరాబాద్‌ను దాటి తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలు, అభివృద్ధి కేంద్రాల వైపు కూడా దృష్టి సారించాలని ఉత్తమ్ కోరారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి నగరాలు భవిష్యత్ పారిశ్రామిక, సేవా, లాజిస్టిక్స్, ఆహార శుద్ధి కేంద్రాలుగా ఎదగగల అపార సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. పెట్టుబడులు జిల్లాలకు విస్తరించినప్పుడే స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని, ప్రాంతీయ అసమానతలు తగ్గుతాయని, అభివృద్ధి నిజమైన అర్థంలో ప్రజాస్వామ్యీకరణ చెందుతుందని పేర్కొన్నారు. స్టార్టప్‌లు, గ్రామీణ ఆవిష్కర్తలను ప్రోత్సహిస్తున్న డాక్టర్ జె.ఎ. చౌదరి, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ కృషిని మంత్రి అభినందించారు. వ్యాపార విజయాన్ని కేవలం ఆదాయం, లాభాలు, కంపెనీల విలువలతో కొలిచే కాలాన్ని దాటి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ని జీవనోపాధులు సృష్టించాం, ఎంతమంది యువతకు అవకాశాలు కల్పించాం, సమాజం ఎదుర్కొంటున్న ఎన్ని సమస్యలకు పరిష్కారాలు కనుగొన్నాం అన్నదే నిజమైన వ్యాపార నాయకత్వానికి కొలమానం కావాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ కోరుకుంటున్న పెట్టుబడులు కేవలం మూలధనాన్ని తీసుకురావడానికే పరిమితం కాకూడదని ఉత్తమ్ స్పష్టం చేశారు. అవి ఉపాధిని సృష్టించాలి, జ్ఞానాన్ని పంచాలి, సాంకేతికతను బదిలీ చేయాలి, సుస్థిర పరిశ్రమలకు పునాది వేయాలి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి. ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులతో తాత్కాలిక అనుబంధాన్ని కాకుండా పారదర్శకమైన, వృత్తిపరమైన, వేగంగా స్పందించే దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

SCHOOL OF

# EDU APPROACH

EDU APPROACH PROFESSIONALS PVT. LTD.

5 YEARS OF TRANSFORMING ASPIRATIONS INTO ACHIEVEMENTS

*From Rural Roots to*

# REMARKABLE RESULTS!

**WE TEACH. WE TRAIN. WE TRANSFORM.**

For talented and hardworking students from rural areas who are not studying in corporate schools, we provide the right guidance, training and support to help them achieve top results in competitive exams and beyond.





**YAMSANI SHIVA KUMAR**

Chairman & Chief Mentor – Physics

24+ Years of Excellence in Teaching & Mentoring

OPPORTUNITY + GUIDANCE + CONSISTENT TRAINING

EXTRAORDINARY FUTURES

## WHO CAN JOIN?

- Students from rural areas
- Not studying in corporate schools
- Passionate about learning
- Willing to work hard and improve

## WHAT WE DO?

- Identify potential
- Strengthen fundamentals
- Provide expert training
- Build confidence & discipline
- Guide towards top achievements

## WE TRAIN YOU FOR

- JEE (Mains & Advanced)
- NEET
- IIT FOUNDATION (Classes 6 – 10)

& Other Competitive Exams

## OUR APPROACH

**FOUNDATION BUILDING**
Strong basics in concepts & problem solving

**CONCEPT CLARITY**
Easy explanations with real-life examples

**REGULAR PRACTICE & TESTS**
Topic tests, Weekly tests & Full length mock tests

**PERSONALIZED MENTORING**
Individual attention & doubt clarification

**MOTIVATION & DISCIPLINE**
Building a winning mindset & study habits

**RESULT ORIENTED TRAINING**
Focused strategy to achieve top rank

## WHY CHOOSE US?

- Expert Faculty with 24+ Years of Excellence
- Rural Student Friendly Approach
- Affordable & Value for Money Coaching
- Proven Track Record of Student Success
- Support Beyond Classroom

WE BELIEVE IN YOUR POTENTIAL. WE BUILD YOUR FUTURE.

**IF YOU HAVE THE DREAM, WE HAVE THE DIRECTION!**

Take the first step today. Your journey to success starts here!

## LIMITED SEATS! ENROLL TODAY!

Don't let your background limit your future.
We are here to change it.

CALL / WHATSAPP NOW

**94904 55545**

WhatsApp for Enquiries

eduapproach@gmail.com

www.schoolofeduapproach.com

SCAN TO ENQUIRE

GUIDING MINDS | BUILDING FUTURES | CREATING POSSIBILITIES

# సచివాలయం ముందు పెద్ద గుంత

**లంకె బిందల కోసం తవ్వారా అంటూ కెటిఆర్ సెటైర్లు**

హైదరాబాద్,ఆగస్ట్22 : హైదరాబాద్‌లోని రోడ్ల దుస్థితికి సంబంధించిన ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఏకంగా తెలంగాణ సచివాలయం ముందే పెద్ద గుంత తవ్వి అలాగే వదిలేయడంపై ఓ నెటిజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భారీ గుంతను చూపిస్తూ ఎక్స్‌లో చేసిన పోస్టుపై ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ పోస్టుపై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. సెక్రటేరియట్ ముందే ఇంత పెద్ద గుంత ఉంది. ఎవరైనా సెక్రటేరియట్ చూసుకుంటూ వస్తే ఈ గుంతలో పడి ఛస్తారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంతమంది పోలీసులు వెళ్తుంటారు. ఇంతమంది జనాలు వెళ్తుంటారు.. అలాంటి చోట ఏంటి గుంతనా అని ప్రశ్నించారు. సీఎం గారూ హుస్సేన్ సాగర్‌ను ఇక్కడ కూడా పెట్టాలని అనుకుంటున్నారా? అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. రోజూ ఎంతోమంది తిరుగుతుంటారు.. దీన్ని క్లోజ్ చేద్దామన్న రెస్పాన్సిబిలిటీ ఉండదా? జీహెచ్ఎంసీ వాళ్లు రోడ్లపై తిరుగుతూ చూడరా? అస్తమానం ఎవరో ఒకరు కంప్లయింట్ ఇస్తేనే తెలుస్తుందా? అని నిలదీశారు. వీలైనంత తొందరగా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అంతేకాకుండా.. లోపల ఇలాంటివి చాలా ఉన్నాయ్.. లోపల దాచిపెట్టాం అని జీహెచ్ఎంసీ అన్నట్లుగా క్యాప్షన్ పెట్టాడు. పోస్టు వైరల్‌గా మారడంతో హైదరాబాద్ రోడ్ల పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే కేటీఆర్ కూడా స్పందించారు. లంకెబిందెల కోసం తవ్వుతున్నారేమో అని వ్యంగ్యంగా కామెంట్ పెట్టారు. దీనికి నవ్వుతున్న ఎమోజీని కూడా జత చేశారు. దీంతో కేటీఆర్ కామెంట్ కూడా వైరల్‌గా మారింది.

# 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు

**భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా? ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమిషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమిషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

# మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారు

**టీపీసీసీ క్రమశిక్షణా సంఘానికి కొండా సురేఖ మరో లేఖ**

**కూతురు వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదన్న మల్లు**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబాన్ని కొందరు లక్ష్యంగా చేసుకున్నారన్నారు. తనను లక్ష్యంగా చేసుకొని అవమాన కరగా వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఉన్న వ్యక్తుల్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవిని కోరారు. కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానని, అయినా పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగంగా విమర్శలు చేయడం సరికాదని, దీన్ని కమిటీ పరిశీలించాలని కోరారు. అవమానకర వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వెనుక ఉండి వ్యవహారాన్ని నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ కొనసాగుతుండగానే తనపై బహిరంగ విమర్శలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇవ్వడం, చర్యలు కోరడం వెనుక ఉద్దేశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణా కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా అన్నది పరిశీలించాలని సురేఖ కోరారు. సీనియర్ బీసీ మహిళా నాయకురాలిపై సామూహిక దాడులు జరుగుతున్నా పార్టీ మౌనం వహించడం ఆందోళనకరమని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు. మరోవైపు, మంత్రి సురేఖ లేఖ రాయడానికి ముందు ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. సురేఖ ఇచ్చిన వివరణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కుమార్తె వ్యాఖ్యలను ఒక మంత్రిగా ఆమె ఖండించాలని సూచించారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తనకు సంబంధం లేదని సురేఖ చెబుతున్నారన్నారు. సురేఖ వివరణపై ఎప్పుడు చర్యలు తీసుకుంటామో చెప్పలేమన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె వ్యాఖ్యలపై కొండా సురేఖ వివరణ చూశామని తెలిపారు. 'ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాటల వీడియో కూడా పరిశీలించాం.. ఆయన ఇచ్చిన వివరణను సైతం కమిటీ పరిశీలించింది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో ప్రొసీజర్ ప్రకారం వెళ్తాం.. రాజగోపాల్ రెడ్డిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదు.. వ్యాఖ్యలపై సుమోటోగా తీసుకోవాలా? లేదా?అనేది పరిశీలిస్తున్నాం' అని మల్లు రవి ఈ సాయంత్రం మీడియాకు తెలిపారు.

# సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

**కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోం.. హెచ్చరించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై ఇటీవల చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే సుస్మిత వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కొండా సుస్మిత లైన్ దాటి ఆరోపణలు చేశారని అన్నారు. అనిరుధ్, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి హద్దు మీరలేదని చెప్పారు. పార్టీ లైన్ ఎవరు దాటినా చర్యలు తప్పవని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కొండా సురేఖ విషయంలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. కొండా సురేఖ వివరణ చదివామని తెలిపారు. కొండా సుస్మిత మాటల వీడియోలను చూశామని చెప్పారు. ముఖ్యమంత్రిపై సుస్మిత అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. మంత్రి సురేఖ వివరణపై మరోసారి సమావేశం కావాలని భావించామన్నారు. క్రమశిక్షణ కమిటీకి మరి కొందరు ఎమ్మెల్యేలు మరిన్ని వివరాలు ఇస్తామన్నారని చెప్పారు. అలాగే, చిన్నారెడ్డి వివరణ లేఖ చదివామని మల్లు రవి అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియోలు చూశామని తెలిపారు. చిన్నారెడ్డి విషయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డితో మాట్లాడతామని అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలకు, మేఘారెడ్డి ఫిర్యాదుకు చాలా అంతరం ఉందని చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడిన అంశాలు తనకు తెలుసని.. కానీ ఒక ప్రాసెస్ ప్రకారం విచారణ ఉంటుందని మల్లురవి తెలిపారు. ఆయా వ్యక్తులపై తమకు ఎలాంటి అభిప్రాయం ఉండదని చెప్పారు. పార్టీనే తమ మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ వివరణ లేఖ తమకు అందిందని మల్లురవి తెలిపారు.

# జీవో 97 రద్దు చేయాలి

**పాలిటెక్నిక్ వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు**

**సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలి**

**మంత్రిమండలి ఆమోదించిన బిల్లును ఉపసంహరించుకోవాలి**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు**



**సిద్దిపేట, ఆగస్టు 22 :** రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఏఐసీటీఈ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే, ఎస్‌బీటీఈటీ బోర్డు పర్యవేక్షణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యథాతథంగా కొనసాగించాలని స్పష్టంచేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలోకి విలీనం చేసేలా మంత్రిమండలి ఆమోదించిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో కలుపాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాజ్‌గోపాల్ పేట రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఆ మార్గంలో వెళ్తున్న హరీశ్‌రావు విద్యార్థుల ఆందోళనను గమనించి అకడ ఆగి వారికి సంఘీభావం తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఆందోళనకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్య ద్వారా ఎందరో నిరుపేద విద్యార్థులు నాణ్యమైన సాంకేతిక విద్యను అభ్యసించి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని చెప్పారు. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 95% మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. జీవో 97ను రద్దు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి తాను లేఖ రాశానని, అసెంబ్లీలో కూడా విద్యార్థుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైతే మరింత పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సిద్దిపేట ఉమెన్స్ పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్‌తోపాటు తమ విద్యార్థి విభాగం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ అంశంపై ప్రతి వేదికపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని భరోసా కల్పించారు.

**రాహుల్‌గాంధీ మౌనం వీడాలి**

'కాంగ్రెస్ ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నొకుతుంటే రాహుల్‌గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు..? పాలిటెక్నిక్ వ్యవస్థను ఐటీఐల్లో కలిపి డీగ్రేడ్ చేసే జీవో 97ను ప్రభుత్వం తక్షణమే వెనకి తీసుకోవాలి. రాహుల్‌గాంధీకి ఢిల్లీకో న్యాయం, తెలంగాణకో న్యాయమా..? సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పి జీవో 97ను రద్దు చేయించండి. మా ప్రభుత్వం కూలిపోతుందేమో.. నేను హామీ ఇవ్వలేను అనడం మంత్రి వివేక్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. జీవో 97 రద్దయ్యే వరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో కలసిన పాలిటెక్నిక్ విద్యార్థులకు మీ వెన్నంటే ఉంటాం.. ఆందోళన చెందకండి అంటూ భరోసా ఇచ్చారు.

# నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

**ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది**

**ఉప్పల్ బాధితులతో హరీష్ రావు**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ఎ బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమిషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ఎ భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# సన్న వడ్లకు బోనస్‌లో కీలక మార్పులు

**ప్రభుత్వం నిర్దేశించిన 7 రకాలకే బోనస్**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు సంబంధించి క్వింటాకు 500 రూపాయల బోనస్ పథకంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టి నిజమైన లబ్దిదారులకు మేలు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. అయితే కొత్తగా విధించిన నిబంధనలు క్షేత్రస్థాయిలో రైతులకు తీవ్ర అయోమయాన్ని, ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ బోనస్ సొమ్ము అందాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశించిన 7 రకాల సన్న వరి విత్తనాలను మాత్రమే సాగు చేసి ఉండాలి. అందులో ఆర్ఎస్ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం 1638 (కూనారం వరి-2), జైశ్రీరామ్, కేఎన్ఎం 7715, బీపీటీ 5204 (సాంబమసూరు), హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి) రకాలు ఉన్నాయి. రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణాలకు వెళ్లి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, కొనుగోలు బిల్లు సమర్పించి సెప్టెంబర్ 10వ తేదీలోగా తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు ఆదేశించారు. నెల రోజుల కిందటే విత్తనాలు కొనుగోలు చేసినందున ఇప్పుడు పాత బిల్లులు దొరకక, దుకాణాల చుట్టూ తిరగలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలాచోట్ల వ్యాపారుల వద్ద రికార్డులు లేకపోవడంతో వాగ్వాదాలు జరుగుతున్నాయి. మరోవైపు మార్కెట్లో లభించే ఇతర రకాల సన్న వరిని సాగు చేసిన రైతులు తమకు బోనస్ వర్తించకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సొంతంగా విత్తనాలు ఉత్పత్తి చేసుకుని సాగు చేసిన రైతులు కూడా ఏ దుకాణంలో నమోదు చేసుకోవాలో తెలియక గందరగోళానికి గురయ్యారు. ఈ సమస్యపై స్పందించిన జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి స్పష్టతనిచ్చారు. సొంత విత్తనాలు వాడిన రైతులు దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, స్థానిక వ్యవసాయ అధికారులకు సొంత డిక్లరేషన్ (÷ూ।-÷బిఆ।ఔజీసజీబితిసీని) రాసి ఇస్తే సరిపోతుందని తెలిపారు. సెప్టెంబర్ 10 లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలోనే దాదాపు 2.51 లక్షల ఎకరాల్లో సన్న రకాలు సాగవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిబంధనలను మరింత సులభతరం చేయాలని రైతాంగం కోరుతోంది.

# లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ

**హైదరాబాద్,ఆగస్ట్22 :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాలరాజు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మరో ఇద్దరు కానిస్టేబుళ్లు రఘు, రాజ్‌కుమార్‌లను కూడా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. బాధితుడి నుంచి లక్ష రూపాయిలు లంచం తీసుకుంటుండగా.. ఎస్ఐతోపాటు కానిస్టేబుళ్లను ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి లంచం సొమ్మును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారందరిని పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. లంచం వ్యవహారంలో పూర్తి వివరాలను వారి నుంచి ఏసీబీ అధికారులు సేకరిస్తున్నారు.

# రోడ్లు, బ్రిడ్జి పనుల్లో వేగం పెంచాలి

**అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** రాష్ట్రంలో సీఆర్ఐఎఫ్ రోడ్లు, సేతుబంధన్, రైలు ఓవర్ బ్రిడ్జ్ పనుల్లో వేగం పెంచాలని ఉన్నతాధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా పనుల పురోగతి మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 3,918 కి.మీ రోడ్లకు రూ.5,159 కోట్లతో 316 పనులు మంజూరు అయ్యాయని వివరించారు. 2025-26లో రూ.868 కోట్లతో 422.36 కి.మీ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. హై లెవెల్ బ్రిడ్జిలు, పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మిర్యాలగూడ, నంది పహాడ్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. నార్కట్‌పల్లి బ్రిడ్జి పనుల పురోగతిపై ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో మరింత కష్టపడి పని చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. డిసెంబర్ నాటికి సచివాలయంలో సోలార్ కార్ పార్కింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రూ.26.81 కోట్ల అంచనా వ్యయంతో సోలార్ కార్ పార్కింగ్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. సోలార్ పార్కింగ్‌తో సచివాలయానికి 90 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని వివరించారు. దీంతో నెల వారీ విద్యుత్ బిల్లులో 16 శాతం ఆదా అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

# బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్

**2026 పోస్టర్ ఆవిష్కరించిన దిల్‌రాజు**

**హైదరాబాద్,ఆగస్ట్22 :** బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 - సీజన్ 2' పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిం, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈ సారి కొత్తగా జానపద పాటలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్‌ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు (ఆర్టికల్స్) కు చోటు కల్పించారు. ఈ పోటీ యువ ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా మాట్లాడుతూ ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్‌కు వేదికగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. ఘు చిత్రాల నిడివి 3 నిమిషాలు, పాటల రన్‌టైమ్ 5 నిమిషాలకు మించకూడదు. ఆయా వీడియోలు 4కే రిజల్యూషన్ కలిగి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు వాటిని 2026 సెప్టెంబర్15లోపు ÷ూనీబీనిణౌతిపెపజీ।సబఇరజ్జీ÷్ధ।÷నిణ। అణపజీతి.ఇనీప మెయిల్ కు గానీ, 8125834009 వాట్సాప్ నంబరుకు గానీ పంపాలి. అనంతరం నిపుణులతో కూడిన జ్యూరీ విజేతలను ప్రకటిస్తుంది. పోటీలలో ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతిగా రూ.20 వేల చొప్పున అందించనున్నారు. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేస్తారు.

# దేశమంతటా వందేమాతరం




## ప్రచార కార్యక్రమానికి బీజేపీ తీర్మానం

## రెండు చరణాలకే పరిమితమన్న కాంగ్రెస్ వైఖరిని ఖండిస్తున్నాం

## పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వెల్లడి

## బీజేపీలో జెన్ జీ కమిటీ ఏర్పాటు

## నితిన్ నబీన్ టీంతో ప్రధాని మోడీ భేటీ

**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ వందే మాతరం. గురించి అవగాహన పెంచి దాని వినియోగాన్ని ప్రోత్సహిం చేందుకు దేశవ్యాప్త ప్రచారం చేపట్టనుంది. దీనికి సంబంధిం చి శనివారం న్యూఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన కార్యాలయ కార్యనిర్వాహకుల సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఆయన తర్వాత ఈ తీర్మానాన్ని సామాజిక మాధ్యమంలో పంచు కున్నారు. సోషల్ మీడియాలో చేసిన పోస్టులో భారతీయ జనతా పార్టీ ఈరోజు ఆగస్టు 22న వందేమాతరం గౌరవం, దాని చారిత్రక వారసత్వ పరిరక్షణకు సంబంధించి ముఖ్యమై న తీర్మానం ఆమోదించిందని నితిన్ నబీన్ తెలిపారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 2026, ఆగస్టు 19న 1937 తీర్మానాన్ని పునరుద్ఘాటిస్తూ, కాంగ్రెస్ కార్యక్రమాల్లో వందేమాతరం మొదటి రెండు చరణాలు మాత్రమే పాడాలని తీసుకున్న నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ గట్టిగా ఖండిస్తూ, స్పష్టం గా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. వందేమాతరంను భారత జాతీయ గీతంగా, భారతమాత పట్ల గౌరవ వ్యక్తీకర ణగా, స్వాతంత్ర్య పోరాట మంత్రంగా, భారత జాతీయ చైతన్య అమర చిహ్నంగా భావిస్తున్నట్లు తెలిపారు. పూర్తి ఆరు చరణాల వందేమాతరం గౌరవం, వారసత్వం జాతీయ స్వభా వాన్ని కాపాడుతామని స్పష్టం చేశారు. రాజకీయ సౌలభ్యం లేదా సంతృప్తి కోసం వందేమాతరం గౌరవం, వారసత్వంపై ఎలాంటి రాజీకి అంగీకరించేది లేదని తెలిపారు. మహాత్మా గాంధీ వందేమాతరంను సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదం గా, అత్యంత పవిత్ర జాతీయ భావనతో ముడిపెట్టిన ప్రకటన ను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ముఖ్యంగా యువతకు అవగాహన కలిగిస్తామని తెలిపారు. 1950లో రాజ్యాంగ పరిషత్తు ప్రకటన, 2026లో పార్లమెంట్ చట్టం ద్వారా జాతీయ గీతానికి జనగణమనతో సమానమైన చట్టపరమైన రక్షణ కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజ్యాంగ సంస్థ లు లేదా రిపబ్లిక్ ఆఫ్ ఇండియా చట్టాలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం అధిగమించలేదని, 1937 నాటి రాజకీయ రాజీ, 1950 నాటి రాజ్యాంగ పరిష్కారం, 2026 నాటి పార్లమెంట్ చట్టం కంటే ఎక్కువ కాదని వ్యాఖ్యానించారు.

### బీజేపీలో జెన్ జీ కమిటీ

నూతనంగా నియమితులైన పార్టీ నాయకులతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ శనివార మిక్కడ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెన్ జీతో సంబంధం పెంచుకోవడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. దేశ యువతను పార్టీ వైపు ఆకర్షించి, వారితో బంధా న్ని బలోపేతం చేయడానికి ఏర్పాటై న ఈ కమిటీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, జాతీయ ప్రధాన కార్యదర్శులు స్మృతి ఇరానీ, వినోద్ తాన్డే, గుజరాత్ మంత్రి హర్ష్ సంఘవీ, చత్తీస్ గఢ్ మంత్రి ఓపీ చౌదరి సహా ఇతర ప్రముఖ నాయకులు ఉన్నారు. వచ్చే సెప్టెంబర్ నుంచి యువతతో అధికారికంగా సంభాషణ ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. యువత ఆకాంక్షలు, ఆందోళనలు, అంచనాలను అర్థం చేసుకోవడమే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుంది. జెన్ జీకి బీజేపీ నాయకులతో నేరుగా మాట్లాడి, తమ సమస్యలు, అభిప్రాయాలు పంచుకునే వేదికగా ఇది ఉపయోగపడు తుందని వెల్లడించాయి.

### కొత్త టీం బాగుంది

పార్టీని బలోపేతం చేయడం, ప్రజలతో సంబంధాన్ని మరింత లోతుగా చేయడం లక్ష్యంగా కొత్త ఆలోచనలు, దృక్పథాలపైనే సంస్థాగత సమావేశాలు ఉంటాయి. పార్టీ సహచరులు, కొత్త సంస్థాగత బృందంతో అద్భుతమైన సం భాషణ జరిగింది అని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఎక్స్లో పోస్ట్ చేశారు. అంతకుముందు ఇక్కడి బీజేపీ ప్ర ధాన కార్యాలయంలో కొత్తగా పార్టీ పదవుల్లో నియమతు లైన వారిని ఆయన కలిశారు. పార్టీ కార్యాలయానికి విచ్చే సిన ప్రధానికి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్వయం గా స్వాగతం పలికారు. అనంతరం అందరితో కలిసి మోడీ గ్రూప్ ఫోటో దిగారు.

# మహిళ అస్తిత్వానికి మనుస్మృతి ముప్పు




## స్త్రీని మూడు పాత్రలకు పరిమితం చేయడం సిగ్గుచేటు

## పడతి అంటే కూతురు, భార్య, తల్లేనా?

## భారత్‌కు అతిపెద్ద బలం 70 కోట్ల నారీశక్తి.. మీరు మీకే సొంతం

## పుణెలో విద్యార్థినులతో రాహుల్‌గాంధీ మాటామంతీ

**పుణె:** భారతీయ మహిళ అస్తిత్వానికి ముప్పుగా మనుస్మృతి పరి ణమించిందని లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానిం చారు. స్త్రీని కూతురు, భార్య, తల్లి అనే పాత్రలకు పరిమితం సిగ్గుచేటని విమర్శించారు. ఛాత్రోంకీ గూజ్ కార్యక్రమంలో నాల్గవది అన్నట్టుగా శనివారమిక్కడి ఏఐఎస్ఎస్ఎంఎస్ కళాశాల మైదానంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగిచారు.

### రాజకీయాలు మాట్లాడను

నేను ఇక్కడ రాజకీయాల గురించి మాట్లాడటానికి రాలేదు. ఈ రోజు మీకు అవకాశం ఇస్తాను. మీరు మాట్లాడండి. మీరు ఏమి ఆలో చిస్తున్నారో ఏమి కోరుకుంటున్నారో చెప్పండి. మీ ఆలోచనలను మ నం కలిసి పంచుకుండా చర్చిద్దాం. భారతదేశపు అతిపెద్ద బలం ఏమి టి? అని ప్రజలు ఆడుగుతుంటారు. నాకు స్పష్టంగా తెలుసు. మన అతిపెద్ద ఆస్తి మన బలం అంటే 70 కోట్ల మహిళలు జీవిస్తున్న అనూహ్యమైన ప్రయాణాలు, అనూహ్యమైన ఊహలు. అనూహ్యమై నకలలు. ఎవరైనా చెప్పవచ్చు 70 కోట్లమగవాళ్లుకూడా ఉన్నారుకదా అని. మహిళలు స్వభావరీత్యా మగవాళ్ల కంటే ఎక్కువ సున్నితంగా, సౌమ్యంగా, కరుణగలవారుగా, భవిష్యత్తు వైపు చూసేవారుగా ఉంటారు. అందుకే భారతదేశ మహిళలు, వృద్ధులు అందరూ భారతదేశపు అతిపెద్ద ఆస్తి అని నేను నమ్ముతున్నాను అని అన్నారు.

### మూడు పెట్టెల్లో మహిళలను బంధించారు.

ఈ రోజు ఒక సమస్య ఉంది. మహిళలను మూడు పెట్టెల్లో పెట్టి చూస్తారు. ఆ పెట్టెలే భార్య, కూతురు తల్లి భార్యగా, కూతురుగా, తల్లి గా చూడటంలో తప్పు లేదు. కానీ ఇది మీ ఏకైక గుర్తింపు కాకూడదు.

మీరు వృత్తిపరంగా క్రీడల్లో, వివిధ రంగాల్లో చాలా పనులు చేస్తున్నా రు. కానీ ఆ మూడు గుర్తింపులు మాత్రమే ఇస్తారు. ఆ మూడు గుర్తింపుల్లో ప్రతి ఒక్కటీ ఒక మగ వాడితో సంబంధం ఉండేదే అని రాహుల్ విమర్శించారు.

### మనుస్మృతి సిగ్గుచేటు

బాల్యంలో ఆడపిల్ల తండ్రి ఆస్తి, యవ్వనంలో భర్త ఆస్తి, వృ ద్ధాప్యంలో కొడుకుల ఆస్తి అని మహిళ మనుస్మృతి చెబుతుంది. ఆ ప్రకారం మహిళ ఎప్పుడూస్వత ంత్రంగా ఉండకూడదు. ఇది మనుస్మృతి నుంచి నేరుగా ఉన్న మాట. ఈ మాటలు సిగ్గుచేటు. ఇలాంటి మాటలు ఎప్పు డూ చెప్పకూడనివి అని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు.

### ఎనిమిది శాతం మహిళలకే సొంత ఆస్తి

దేశపు అమ్మాయిలు స్వతంత్రంగా ఉండాలి. మీకు తండ్రి భర్త కొడుకు సంబంధాలు ఉంటాయి. కానీ మీ గుర్తింపు వాళ్లతో నిర్ణయం కాదు. మీరు ఎవరికీ చెందినవారు కాదు. మీరు మీకు మాత్రమే చెం దినవారు.మహిళలు కుటుంబంలో వాటా అడగలేరు. అన్న అడిగితే అది హక్కు అంటారు. అక్క అడిగితే అది వాటా అంటారు. దేశంలో కేవలం 8 శాతం మహిళలకు మాత్రమేస్వంత ఆస్తి ఉంది అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు.

### అన్ని పనులు ఆడవాళ్లకే

మహిళ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకుపని చేసి, ఇంటికి వచ్చి, ఇంటి పని చేసి, వంట చేసి పిల్లలను చూసు కోవాలని కుటుంబాలు కోరుకుంటాయి. చాలా మంది అమ్మాయిలు ఇంటి నుంచి ఒంటరిగా బయటకు వెళ్లలేరు. వివాహం కోసం లేదా ఇంటి పనుల కోసం చదువు మానేస్తారు. ప్రతి ఒక్కరూ ఈ విశ్వంలో అనూహ్యులు. మీరు మీకు మాత్రమే చెందినవారు. మీరు ఎవరికీ = నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. మహిళలు స్వతంత్రంగా నిలబడాలి తమను తాము నమ్మాలి. అదే ఈ దేశపు అతిపెద్ద బలం అని లోక్సభలో విపక్ష నేత పేర్కొన్నారు.

### వేదికపైకి విద్యార్థినులు

కార్యక్రమంలో రాహుల్ గాంధీ కొందరు విద్యార్థినులను వేదికపైకి పిలిచి వారి అనుభవాలు అడిగారు. పితృస్వామ్యం నియం త్రణ గురించి మాట్లాడారు. మహిళలు ఎదుర్కొనే నియంత్రణ, భయం, నైతిక పోలీసింగ్ గురించి చర్చించారు. అలాగే కొన్ని గణాంకాలను ప్రస్తావించారు.

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

### ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు స్థానిక కోర్టులో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది. ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉ ందని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జీనెట్ వెల్లడించారు. వలస వీసాల విషయంలో కాన్సులర్ అధికారుల జోక్యంపై విదేశాంగ కార్యదర్శికి ఉన్న అధికారాన్ని ఆ చట్టం తొలగించిందన్నారు. వారి వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 75 దేశాల వ్యక్తులు అమెరికా ప్రజల నుంచి ఆమోదయోగ్యం కానంత అధికంగా సంక్షేమ ఫలాలు పొందుతున్నారు! అందుకే వారికి ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం. కొత్త వలసదారులు అమెరికన్ల సంపదను సంగ్రహించకుండా రక్షణ కల్పించేంతవరకూ, వారు మాకు భారంగా మారరని నిర్ధారణ అయ్యేంతవరకూ ఈ నిలిపివేత అమల్లో ఉంటుంది. ట్రంప్ సర్కారు ఎప్పుడూ అమెరికా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది' అని ఆ దేశ విదేశాంగ శాఖ అప్పట్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# హర్మూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

### ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

**వాషింగ్టన్ :** పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పట్టువీడకపోవడమే అందుకు కారణం. హర్మూజ్‌ను తమ భూభాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు. మరోసారి తమను భయపెట్టాలని చూస్తే విధ్వంసకరంగా బదులిస్తామని పేర్కొంది టెహ్రాన్. ఆరు నెలలకు పైగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభాం చూపిస్తోంది ఇరాన్ ? ఇజ్రాయేల్ ? అమెరికా యుద్ధం. అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు వదులుకునేందుకు సిద్ధంగా లేకపోవడం.. అమెరికా మాత్రం ఆ జలసంధిని తమ భూభాగంగా ప్రకటించడం తాజాగా మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోశాయి.

# నా భర్తను విడిచి పెట్టండి

### బ్రిటన్‌కు భారతీయ నావికుడి భార్య వినతి

**న్యూఢిల్లీ,ఆగస్ట్22 :** రష్యా 'షాడో ఫ్లీట్'కు చెందినదిగా అనుమానిస్తున్న చమురు ట్యాంకర్‌పై ఇటీవల బ్రిటన్ దళాలు దాడి చేసి.. ఓ భారతీయుడిని అరెస్ట్ చేశాయి. ఈ ఘటనపై ఆ భారత నావికుడి భార్య మాట్లాడుతూ.. తన భర్తను బలిపశువును చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కేవలం తన యజమాని ఆదేశాలను మాత్రమే పాటించారని చెప్పారు. సదరు నౌక ఇంగ్లిష్ ఛానల్ మీదుగా ప్రయాణిస్తుండగా.. బ్రిటన్ కమాండోలు అందులోకి ప్రవేశించారు. నౌక కెప్టెన్‌గా ఉన్న 38ఏళ్ల అజయ్ పంత్‌ను అరెస్ట్ చేశారు. ఇటీవల అతడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ కేసులో అతడు గరిష్ఠంగా 10ఏళ్ల జైలు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అజయ్ భార్య రితూ పంత్ మీడియాతో మాట్లాడుతూ.. 'నౌక యజమాని వద్ద నా భర్త కేవలం ఓ ఉద్యోగి మాత్రమే. యాజమాన్యం ఎలా చెబితే అలాగే చేశారు. తాను చేసిన తప్పేంటో కూడా అర్థం కావట్లేదని ఆయన వాపోతున్నారు. చేయని తప్పునకు జైల్లో కుమిలిపోతున్నారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నౌకలో 98వేల టన్నుల చమురును అక్రమంగా రవాణా చేస్తున్నారన్నది బ్రిటన్ ఆరోపణ. నౌక కెప్టెన్‌గా కార్గోలో ఏముందో అజయ్ పంత్‌కు కచ్చితంగా తెలుసునని బ్రిటిష్ ప్రాసిక్యూషన్ కోర్టులో వాదించింది. అయితే, దీన్ని అజయ్ న్యాయవాది తోసిపుచ్చారు. కెప్టెన్ బాధ్యత కేవలం నౌకలోని కార్గోను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడమేనని, అందులో ఏముందో వారికి తెలిసే అవకాశం లేదని అన్నారు. ఈ కేసుపై డిసెంబరు 15 నుంచి విచారణ జరగనుంది. మరోవైపు, కాన్సులార్ అనుమతితో బ్రిటన్ జైల్లో ఉన్న అజయ్ పంత్‌ను భారత విదేశాంగ శాఖ కలిసి ఘటన గురించి తెలుసుకుంది. జూన్ 14న ఈ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కామెరూన్ జెండాతో ఉన్న చమురు ట్యాంకర్ 'స్మిట్రోస్'.. ఇంగ్లిష్ ఛానల్‌లో ప్రయాణిస్తున్న సమయంలో బ్రిటన్ సైనిక దళాలు అందులోకి ప్రవేశించాయి. 6 గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్‌లో బ్రిటన్ రాయల్ మెరైన్ కమాండోలు, ఎన్‌సీఏ అధికారులు పాల్గొన్నారు. నౌకలో మొత్తం 24 మంది సిబ్బంది ఉండగా.. కెప్టెన్‌గా ఉన్న అజయ్‌ను బ్రిటన్ దళాలు అరెస్ట్ చేశాయి. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత విధించిన ఆంక్షలను తప్పించుకునేందుకు.. రష్యా వందల సంఖ్యలో నౌకలను వివిధ దేశాల జెండాలతో నడుపుతోంది. ఈ 'షాడో ఫ్లీట్'లో భాగంగానే ఈ ట్యాంకర్ రష్యా నుంచి చమురు రవాణా చేస్తోందని బ్రిటన్ ఆరోపించింది. జూన్ 5న ఇది రష్యా పోర్టు నుంచి ఈజిప్టునకు బయల్దేరిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ నౌక ఇంగ్లాండ్ దక్షిణ తీరంలో ఓ సురక్షిత స్థానంలో ఉంది.

# యూపి ఎన్నికల్లో పటిష్ట చర్యలు

### యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు

**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్య నేతలకు బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశారు. సుమారు 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ఖరీదు సుమారు 10 లక్షలు ఉన్నట్లు భావిస్తున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ చీఫ్ మాయావతికి కూడా ఆ జాకెట్లను అందజేశారు. భద్రతలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. వీరితో పాటు ఆ జాబితాలో 11 మంది మంత్రులు ఉ న్నారు. సంజయ్ నిషాద్, నంద్ గోపాల్ గుప్తా, ఓం ప్రకాశ్ రాజ్‌భర్, బీజేపీ నేత అపర్ణయాదవ్ ఉన్నారు. తొలి దశలో 8 మందికి , రెండో దశలో 44 మందికి జాకెట్లను అందజేశారు. బీజేపీ నేతలు స్వతంత్ర దేవ్ సింగ్, జైవీర్ సింగ్, మహేంద్ర సింగ్‌కు కూడా జాకెట్లు ఇచ్చారు. యూపీలోని సుమారు 98 మంది ఇతర ముఖ్య నేతలకు ప్రత్యేకమైన భద్రతను కల్పించనున్నారు.

# 19 రోజులైనా ఆచూకీ లేని మత్స్యకారులు

### ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు

**విశాఖపట్టణం :** కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జెట్టీ నుంచి సముద్రంలోకి చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారుల బోటు గత 19 రోజులుగా కనిపించకుండాపోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నెల 3న వేటకు బయలుదేరిన ఈ బోటుతో 5వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో కమ్యూనికేషన్ తెగిపోయింది. సాధారణంగా వేటకు వెళ్లినవారు తిరిగొస్తారనే నమ్మకంతో కుటుంబసభ్యులు ఈ నెల 13వ తేదీ వరకు వేచి చూశారు. అయినప్పటికీ వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఆందోళనకు గురై అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నెల 17వ తేదీ నుంచి బాధితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను యంత్రాంగం వేగవంతం చేసింది. ఈ గాలింపు చర్యల్లో విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న నాలుగు కోస్ట్ గార్డ్ నౌకలతో పాటు రెండు నేవీ హెలికాప్టర్లు బంగాళాఖాతంలో తీవ్రంగా శోధిస్తున్నాయి. విశాఖపట్నం, చెన్నై నుంచి వచ్చిన నేవీ నౌకలు సముద్రంలో అత్యంత లోతైన ప్రాంతాల్లో అన్వేషణ కొనసాగిస్తున్నాయి. కాకినాడ, విశాఖ కోస్ట్ గార్డ్ బృందాలు, మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో నేడు ఐదో రోజు కూడా గాలింపు పక్రియను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు పోలీసులు బాధితుల సెల్‌ఫోన్ నంబర్లను సేకరించి, వారి కాల్ డేటాను విశ్లేషిస్తూ సాంకేతిక ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే, సదరు బోటులో ముందస్తు జాగ్రత్తగా ఊ÷ఎఈ ట్రాన్స్‌పాండర్ పరికరాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్లే కమ్యూనికేషన్ పూర్తిగా నిలిచిపోయి, వారి లొకేషన్‌ను గుర్తించడం కష్టతరంగా మారింది. మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో వారి కుటుంబసభ్యులు తీవ్ర భయాందోళనలతో ఎదురుచూస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను రాజమండ్రి ప్రతినిధి శ్రీనివాస్ త్వరలోనే అందించనున్నారు.

# ‘లైక్స్, వ్యూస్ కాదు.. ట్రోఫీలే ముఖ్యం’

## గంభీర్ కీలక వ్యాఖ్యలు




భారత టెస్టు జట్టు కష్టాల్లో ఉందన్న వాదనను హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తోసిపుచ్చారు. ఇటీవల ఎదురైన పరాజయాలను పతనంగా చూడొద్దని అన్నారు. జట్టు ప్రస్తుతం మార్పుల దశలో ఉందని స్పష్టం చేశాడు. తనకు ర్యాంకింగ్స్, సోషల్ మీడియాలో లైక్స్, వ్యూస్ హడావుడి కంటే ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని చెప్పాడు. శ్రీలంకతో రెండో టెస్టుకు భారత్ సిద్ధమవుతోంది. గాలేలో జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. కొలంబో టెస్టుతో సిరీస్ విజేత ఎవరో తేలనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత భారత జట్టు భారీ మార్పులకు లోనైంది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో స్వదేశీ సిరీస్‌ల్లో ఓటములు ఎదురయ్యాయి. ఆస్ట్రేలియా పర్యటనలోనూ భారత్‌కు నిరాశే ఎదురైంది. అయినా జట్టు గాడి తప్పిందని అనుకోవద్దని గంభీర్ అన్నాడు. “మేం టెస్టు క్రికెట్‌లో ఇబ్బంది పడటం లేదు. ఇంగ్లండ్ పర్యటన తర్వాత సహేతుకమైన క్రికెట్ ఆడుతున్నాం. నా పని ట్రోఫీలు గెలవడం. నేను పట్టించుకునేది అదే” అని గంభీర్ స్పష్టం చేశాడు. కొత్త తరం ఆటగాళ్లపై గంభీర్ నమ్మకం వ్యక్తం చేశాడు. కొలంబోలో 20 వికెట్లు తీసే అత్యుత్తమ బౌలింగ్ కూర్పుతో బరిలోకి దిగుతామని చెప్పాడు. కుల్దీప్ యాదవ్ మంచి బౌలర్ అని పేర్కొన్నాడు. ఒకటి రెండు మ్యాచ్‌ల ప్రదర్శన ఆధారంగా ఆటగాళ్లను పక్కన పెట్టకూడదన్నాడు. క్రికెట్‌లో ఎత్తుపల్లాలు సహజమని, ఆటగాళ్లకు మరింత సమయం ఇవ్వాలని సూచించాడు. గిల్, పడిక్కల్, సుతార్‌లపై గంభీర్ విశ్వాసం ప్రకటించాడు. మూడు టెస్టుల సిరీస్‌లకు గంభీర్ మద్దతు తెలిపాడు. తొలి టెస్టులో ఓడిన జట్టుకు పుంజుకునే అవకాశం మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఎక్కువగా ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో ప్రస్తుత సిరీస్ రెండు టెస్టులకే పరిమితం కావడంతో రెండో మ్యాచ్ ఫలితమే సిరీస్‌ను నిర్ణయించనుంది.

### శ్రీలంకతో రెండో టెస్టుకు ముందు కుల్దీప్‌కు గంభీర్ కీలక సూచన!

వికెట్లు తీయాలనే ఆత్రుతతో బౌలింగ్ చేయకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని భారత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు సూచించాడు. శ్రీలంకతో ఆదివారం ప్రారంభమయ్యే రెండో టెస్టు నేపథ్యంలో జట్టు కూర్పుపై చర్చ జరుగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు చేశాడు. గాలేలో జరిగిన తొలి టెస్టులో కుల్దీప్ ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. దీంతో రెండో టెస్టులో అతడి స్థానం గురించి చర్చ జరుగుతోంది. జట్టులో సారాంశ్ జైన్ రూపంలో మరో స్పిన్ ఆల్‌రౌండర్ కూడా అందుబాటులో ఉన్నాడు. అయితే టెస్టు మ్యాచ్ గెలవాలంటే 20 వికెట్లు తీయగల అత్యుత్తమ బౌలింగ్ దళాన్ని ఎంపిక చేస్తామని గంభీర్ స్పష్టం చేశాడు. పరిస్థితులను బట్టి తుది జట్టును నిర్ణయిస్తామని చెప్పాడు. కుల్దీప్‌తో తన చర్చల గురించి మాట్లాడుతూ.. వికెట్ల కోసం అత్యాశ పడకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలిపాడు. రిస్ట్ స్పిన్నర్లు వికెట్ల కోసం ఆత్రుత పడితే బౌలింగ్‌పై నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నాడు. కుల్దీప్ సామర్థ్యంపై తమకు పూర్తి నమ్మకం ఉందని గంభీర్ పేర్కొన్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా అతడు ప్రమాదకర బౌలర్‌గా మారగలడని తెలిపాడు. అయితే పరిస్థితులకు అనుగుణంగా ఫలితం ఇచ్చే బౌలింగ్ దళానికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశాడు. గాలే టెస్టు పిచ్‌పై కూడా గంభీర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. స్పిన్నర్లు, పేసర్లు, బ్యాటర్లకు ఆ పిచ్ సహకరించిందని అన్నాడు. ఐదు రోజుల పాటు తీవ్రంగా శ్రమిస్తేనే టెస్టు మ్యాచ్ గెలవగలమని చెప్పాడు. అలాగే ఐదుగురు ప్రధాన బౌలర్లతో ఆడటం జట్టుకు వ్యూహాత్మకంగా ప్రయోజనకరమని పేర్కొన్నాడు. ఫ్లాట్ పిచ్‌లపై బౌలర్లను రొటేట్ చేసేందుకు ఇది అవకాశం ఇస్తుందని తెలిపాడు.

# 6 వికెట్లతో విధ్వంసం

## డబ్ల్యూటీసీలో స్టార్క్ కొత్త చరిత్ర



ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో అద్భుత బౌలింగ్‌తో చెలరేగిన స్టార్క్.. తన సహచరుడు, ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను అధిగమించి ఈ ఘనత సాధించాడు. మాకేలో శనివారం ప్రారంభమైన రెండో టెస్టులో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అనంతరం బంగ్లాదేశ్ బ్యాటర్లపై స్టార్క్ విరుచుకుపడ్డాడు. కేవలం 12 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. స్టార్క్ ధాటికి బంగ్లాదేశ్ జట్టు కేవలం 64 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ఆరు వికెట్లు తీయడంతో స్టార్క్ డబ్ల్యూటీసీలో తన వికెట్ల సంఖ్యను 230కి పెంచుకున్నాడు. 56 మ్యాచ్‌ల్లో ఈ ఘనత సాధించాడు. దీంతో 225 వికెట్లతో ఉన్న ప్యాట్ కమిన్స్, నాథన్ లియోన్‌లను వెనక్కి నెట్టి డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. భారత బౌలర్లు రవిచంద్రన్ అశ్విన్ 195, జస్ప్రీత్ బుమ్రా 185 వికెట్లతో టాప్-5లో కొనసాగుతున్నారు. ఈ అద్భుత ప్రదర్శనతో స్టార్క్ మరో రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో తన 440వ వికెట్‌ను తీసిన స్టార్క్.. దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్‌ను అధిగమించాడు. దీంతో టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో 10వ స్థానానికి చేరాడు. ఫాస్ట్ బౌలర్లలో ఐదో స్థానంలో నిలిచాడు. మరోవైపు కొనసాగుతున్న డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో కూడా స్టార్క్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. ఇప్పటివరకు 10 టెస్టుల్లో 54 వికెట్లు తీసి ఇంగ్లండ్ పేసర్ జోష్ టంగ్‌ను అధిగమించాడు. టంగ్ 53 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. తొలి టెస్టులో బంగ్లాదేశ్ చేతిలో తొమ్మిది వికెట్ల తేడాతో ఓడిన ఆస్ట్రేలియాకు రెండో టెస్టులో స్టార్క్ రికార్డు ప్రదర్శన కీలకంగా మారింది.

# మళ్లీ వివాదంలో స్మిత్

## ప్రత్యర్థిని కవ్వించడంతో అంపైర్ల హెచ్చరిక

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ మైదానంలో తన ప్రవర్తనతో మరోసారి వార్తల్లో నిలిచాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో డీఆర్ఎస్ రివ్యూ విషయంలో ప్రత్యర్థి జట్టును రెచ్చగొట్టేలా వ్యవహరించడంతో ఫీల్డ్ అంపైర్లు అతడిని హెచ్చరించారు. ఈ మ్యాచ్‌లో తస్కిన్ అహ్మద్ వేసిన బంతి స్మిత్ ప్యాడ్లను తాకడంతో బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే ఫీల్డ్ అంపైర్ దానిని నాటౌట్‌గా ప్రకటించడంతో, రివ్యూ తీసుకోవాలా వద్దా అని కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో బౌలర్‌తో చర్చించాడు. బంతి వికెట్ల పైనుంచి వెళ్లే అవకాశం ఉందని తస్కిన్ భావించడంతో వారు రివ్యూకు వెళ్లలేదు. వీరిద్దరి మధ్య జరుగుతున్న సంభాషణను గమనించిన స్మిత్, రివ్యూ తీసుకోవాలంటూ బంగ్లా ఆటగాళ్లను ఉద్దేశించి వ్యంగ్యంగా సంజ్ఞలు చేశాడు. స్మిత్ తీరును గమనించిన ఫీల్డ్ అంపైర్లు వెంటనే అతడిని పిలిచి మందలించారు. ప్రత్యర్థి జట్టు నిర్ణయాల్లో జోక్యం చేసుకోవడం సరైనది కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, స్మిత్ వంటి సీనియర్ ఆటగాడికి ఇలాంటి ప్రవర్తన తగదంటూ నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.



# 15 ఏళ్ల వైభవ్.. టెస్టుల్లోనూ అదరగొడతాడా? ద్రవిడ్ ఏమన్నాడంటే!

టీ20 క్రికెట్‌లో సంచలనం సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. భవిష్యత్తులో టెస్టు క్రికెట్‌కు కొత్త ఉత్సాహాన్ని తీసుకురాగలడని భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ అన్నాడు. అయితే 15 ఏళ్ల వైభవ్ ఎదుగుదలను జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించాడు. అతడికి తగినంత సమయం, అనుభవం ఇవ్వాలని చెప్పాడు. వైభవ్ దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడనున్నాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో ఇప్పటికే సత్తా చాటిన అతడికి.. రెడ్‌బాల్ క్రికెట్‌లో నిలకడ సాధించేందుకు ఇది కీలక అవకాశం. 2025 ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున వైభవ్‌కు ద్రవిడ్ కోచ్‌గా వ్యవహరించాడు. వైభవ్ ఇప్పటివరకు ఎనిమిది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అతడి సగటు 17.25గా ఉంది. దేశవాళీ రెడ్‌బాల్ క్రికెట్‌లో ఎక్కువకాలం వరుసగా ఆడే అవకాశం అతడికి ఇప్పటివరకు పెద్దగా దక్కలేదు. దులీప్ ట్రోఫీతో ఆ లోటు తీరే అవకాశం ఉంది. సెప్టెంబరులో ఆస్ట్రేలియా-ఏతో ఇండియా-ఏ రెండు అనధికారిక టెస్టులు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు కూడా వైభవ్‌కు ఉపయోగపడే అవకాశముంది. టీ20 క్రికెట్‌కు, టెస్టు క్రికెట్‌కు చాలా తేడా ఉంటుందని ద్రవిడ్ పేర్కొన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇన్నింగ్స్‌ను నిర్మించడం, ఒత్తిడిని తట్టుకోవడం, ఎక్కువసేపు ఏకాగ్రతతో బ్యాటింగ్ చేయడం వైభవ్ నేర్చుకోవాల్సి ఉంటుందని చెప్పాడు. వైభవ్ సూర్యవంశీకి ఇంకా 15 ఏళ్లేనని ద్రవిడ్ గుర్తు చేశాడు. అతడి కెరీర్‌లో విజయాలతో పాటు వైఫల్యాలు కూడా వస్తాయని పేర్కొన్నాడు. అందుకే అతడిపై ఓపికతో వ్యవహరించాలని సూచించాడు. టెస్టు క్రికెట్ మనుగడ సాగించాలన్నా, ఎదగాలన్నా మూడు ఫార్మాట్లలో ఆడగల ఆటగాళ్లు అవసరమని ద్రవిడ్ అన్నాడు. వైభవ్ భవిష్యత్తులో భారత్ తరఫున టెస్టు ఆటగాడిగా ఎదిగితే ప్రపంచ క్రికెట్‌కే అది ఆసక్తికర పరిణామమవుతుందని పేర్కొన్నాడు.







## చిరు సినిమాకు కాకాగా టైటిల్

### బడర్త్‌డే సందర్భంగా టైటిల్ రిలీజ్

అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధానపాత్రలో బాబీ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీమ్ అప్‌డేట్ ఇచ్చింది. సినిమా టైటిల్‌ను 'కాకా'గా ఖరారు చేస్తూ ఓ వీడియోను షేర్ చేసింది. ఇందులో చిరంజీవి మధ్యతరగతి వ్యక్తిగా కనిపిస్తున్నారు. అక్వా సంస్థలో ఉద్యోగిగా చిరంజీవి సత్యం అనే పాత్రలో నటిస్తున్నారు. 'ఇది సత్యం మాట.. ఇంకా డౌటా' అనే డైలాగు ఆయన పాత్ర స్వభావాన్ని తెలుపుతోంది. ఇందులో కనిపించిన 'ఐ లవ్ డాడీ' అనే కీ చైన్‌కు.. ఫ్లాష్ బ్యాక్‌లో ఆయనకు తండ్రితో అనుబంధం ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. టైటిల్ రివీల్ అనంతరం యంగ్ అండ్ స్టైలిష్ లుక్‌లో గన్స్ పేలుస్తూ చిరంజీవి ఇచ్చిన మాస్ పోజు.. మెగా ఫ్యాన్స్‌కు వింటేజ్ చిరును గుర్తుచేస్తోంది. ఇక 'కాకా' సినిమా సంక్రాంతి కానుకగా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది

## నా నిజమైన హీరో మా అన్నయే

### చిరు బర్త్‌డే సందర్భంగా పవన్ కళ్యాణ్ విషెస్



మెగాస్టార్‌గా చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ ప్రత్యేక రోజున జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన అన్నయ్య చిరంజీవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ హృదయాన్ని హత్తుకునే ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. చిన్ననాటి నుంచి చిరంజీవి తనకు కేవలం అన్నయ్య మాత్రమే కాదని, ఎప్పటికీ తన హీరోనే అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చిరంజీవి కళాశాల చదువుల కోసం నర్సాపూర్ వెళ్లిన రోజులను గుర్తు చేసుకుంటూ, వేసవి సెలవుల్లో ఆయన ఇంటికి రావడం తమ కుటుంబానికి పండగలా ఉండేదని తెలిపారు. తిరిగి చదువుల కోసం వెళ్లిపోయినప్పుడు ఇంట్లో ఒక వెలితి కనిపించేదని, ఆయన తిరిగి వచ్చే వరకు ఆ ఆనందం ఉండేది కాదని భావోద్వేగంగా రాశారు. తన పాఠశాల రోజుల నుంచే అన్నయ్యపై తనకు ఎంతో గర్వం ఉండేదని పవన్ తెలిపారు. చిరంజీవి ఇంకా హీరో కాకముందే తన దృష్టిలో ఆయన హీరో అని చెప్పారు. పొడవాటి జుట్టు, బెల్‌బాటమ్ ప్యాంట్, కళ్లద్దాలు ధరించి తమ తండ్రి బు÷–లలెట్ బైక్ నడుపుతూ కనిపించే చిరంజీవిని చూసిన క్షణాలు ఇప్పటికీ మర్చిపోలేనివని పేర్కొన్నారు. చిరంజీవి తన కెరీర్ తొలినాళ్లలో సింగపూర్ పర్యటనకు వెళ్లి వచ్చిన సందర్భంగా తమ కోసం తెచ్చిన బహుమతులను కూడా పవన్ గుర్తు చేసుకున్నారు. పెద్ద నీలిరంగు బ్యాగ్‌లో తన కోసం తీసుకొచ్చిన చిన్న లెగో హెలికాప్టర్, రిమోట్ కార్లు, రేసింగ్ ట్రాక్, కామిక్స్, మ్యూజిక్ టేపులు, టేప్ రికార్డర్, పెర్ఫ్యూమ్‌లు వంటి బహుమతులు తన చిన్ననాటి జ్ఞాపకాలలో ప్రత్యేకంగా నిలిచిపోయాయని చెప్పారు. చిరంజీవి ఎప్పుడూ తమ ఇంటికి ఆనందాన్ని, చిరునవ్వులను తీసుకొచ్చేవారని తెలిపారు. దక్షిణాది, హిందీ చిత్ర పరిశ్రమల మధ్య సాంస్కృతిక వారధిగా చిరంజీవి కీలక పాత్ర పోషించారని పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. సాంకేతికతపై ఆసక్తి, దాతృత్వం, కుటుంబంపై ప్రేమ, నటుడిగా సాధించిన అపారమైన విజయాలు.. కేంద్ర మంత్రిగా నిర్వహించిన బాధ్యతలు.. జాతీయ పురస్కారాలు, పద్మవిభూషణ్ వంటి అత్యున్నత గౌరవాలు అందుకున్నప్పటికీ ఆయనలో పనిచేయాలనే తపన మాత్రం ఎప్పుడూ తగ్గలేదని పేర్కొన్నారు. ఇటీవల ఆరోగ్యపరమైన చికిత్స తర్వాత కూడా చిరంజీవి ఎంతో వేగంగా కోలుకుని మళ్లీ షూటింగ్‌లకు వెళ్లడం ఆయనలోని అద్భుతమైన శక్తికి నిదర్శనమని పవన్ అన్నారు. 'నగరం ఎప్పుడూ నిద్రపోనట్లే, ఆయన కూడా ఎప్పుడూ విశ్రమించరు. అందుకే ఆయన మా ప్రియమైన మెగాస్టార్.. నాకు మాత్రం ఎప్పటికీ నా ఏకైక హీరో' అంటూ పవన్ తన అన్నయ్యపై ఉన్న ప్రేమను చాటుకున్నారు.

## ఇరుముడి బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్



మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో మంచి జోష్‌లో దూసుకెళ్తుంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో భారీ వసూళ్ల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఇరుముడి'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే పూర్తి నమ్మకంతో ముందుకు వెళ్లినట్లు సమాచారం. కథ, కాన్సెప్ట్‌పై నమ్మకం ఉన్నప్పటికీ.. ఓటీటీ రైట్స్ విషయంలో సినిమా స్టార్టింగ్‌లో మాత్రం అనుకున్న స్థాయిలో ఆసక్తి కనిపించలేదనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తొలుత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. అయినప్పటికీ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. కథ, రవితేజ పాత్ర, శివ నిర్వాణ టేకింగ్‌పై ఉన్న నమ్మకంతో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్ మొదలైన తర్వాత పరిస్థితులు మారినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ముఖ్యంగా 'ఇరుముడి' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై ఒక్కసారిగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, ఈ చిత్రంలో రవితేజను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నారనే విషయం బయటకు రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు ఈ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ క్రేజ్‌ను గమనించిన నెట్‌ఫ్లిక్స్.. ఆ తర్వాత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్ కొనుగోలుకు ఆసక్తి చూపినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు ప్రస్తుతం సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ప్రస్తుతం థియేటర్లలో ఈ సినిమాకు వస్తున్న స్పందనను చూస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కథపై పెట్టుకున్న నమ్మకం ఫలించినట్లే కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి వసూళ్లు సాధించే దిశగా దూసుకెళ్తుండగా.. మరోవైపు డిజిటల్ రైట్స్ దక్కించుకున్న నెట్‌ఫ్లిక్స్‌కు కూడా ఈ విజయం కలిసొచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## వివాహబంధంతో ఒక్కటైన అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా

బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. 'ధురంధర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో విలన్‌గా మరింత గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ రాంపాల్.. తన ప్రియురాలు, మోడల్, నటి గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌ను అధికారికంగా వివాహం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సహజీవనం చేస్తున్న ఈ జంట తాజాగా తమ బంధానికి అధికారికంగా మూడుముళ్ల బంధంతో ముగింపు పలికింది. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌లు ఉత్తర గోవాలోని మపుసా సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ జంట కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. పెళ్లి సందర్భంగా ఇద్దరూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా చాలా సింపుల్‌గా సాధారణ దుస్తుల్లో కనిపించారు. రిజిస్టర్ మ్యారేజ్ సమయంలో కుటుంబ సభ్యులు, కొందరు స్నేహితులు, అత్యంత సన్నిహితులు మాత్రమే వారితో ఉన్నట్లు సమాచారం. గోవాలో అమల్లో ఉన్న యూనిఫామ్ సివిల్ కోడ్ నిబంధనల ప్రకారం వీరి వివాహం నమోదు చేసినట్లు మపుసా సబ్–రిజిస్ట్రార్ సూరజ్ వెర్నేకర్ వెల్లడించారు. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్ 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. చాలా కాలంగా కలిసి జీవిస్తున్న ఈ జంట తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను మాత్రం పెద్దగా బయటకు వెల్లడించలేదు. అయితే సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కలిసి కనిపిస్తూ తమ అభిమానులకు తమ బంధాన్ని పరిచయం చేస్తూ వచ్చారు.





## జెన్-జీపై కంగనా రనౌత్ సంచలన కామెంట్స్!

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో హైలైట్ అవ్వడం కొత్తేం కాదు. సోషల్ మీడియా వేదికగా మనసులోని మాటలను నిర్మొహమాటంగా కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం అమ్మడి ప్రత్యేకత. తాజాగా మరోసారి యువతరంపై కంగన ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ట్రెండ్‌లో ఉన్న జెన్-జీ తరంపై కంగన తీవ్ర విమర్శలు గుప్పించి తాను మాత్రం జెన్-ఆల్ఫా తరానికి చెందినదానిగా భావిస్తున్నట్లు ప్రకటించారు. అమ్మడు జెన్-జీ జనరేషన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపుతున్నాయి. నేటి యువత ప్రవర్తనా తీరు, జీవన శైలి , ఆలోచనా విధానంపై కంగన తనదైన శైలిలో ఘాటైన విమర్శలు చేయడంతో బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాను జెన్-జీ తరానికి పూర్తిగా విరుద్ధమని .. తన ఆలోచనలు, ట్రెండ్స్ అన్నీ మోడరన్‌గా ఉంటాయని పేర్కొన్నారు. అందుకే తాను ఆ తరానికి చెందనని, సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లే జెన్-ఆల్ఫా కేటగిరీకి చెందినదానిగా గుర్తింపు పొందుతానని చెప్పుకొచ్చారు. కాలంతో పాటు మారుతున్న ట్రెండ్స్‌ను ఇష్టపడతానని.. పాతకాలపు పద్ధతులకు కట్టుబడి ఉండాలని కోరుకోనని వెల్లడించారు. కంగనా చేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు కంగన మాటలను సమర్థిస్తుండగా.. మరికొందరు మాత్రం బాధ్యతాయుతమైన సెలబ్రిటీ అయి ఉండి నిర్దిష్ట తరానికి వ్యతిరేకంగా ఇలా మాట్లాడటం సరికాదని విమర్శిస్తున్నారు. సోషల్ మీడియాలో జెన్-జీ వర్సెస్ కంగనా అన్నట్లుగా ట్రెండ్ నడుస్తుండటంతో ఈ వివాదం మరింత ముదురుతోంది. జంతర్ మంతర్ వద్ద నిరసనలో భాగంగా కంగన జెనీ జీ యువతని ఉద్దేశించి ఎలాంటి వ్యాఖ్యలు చేసారో తెలిసిందే.

# ఎస్ఎల్ గౌడ్ మృతికి నేతల సంతాపం

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ (ఎస్ఎల్ గౌడ్) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందగా పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, రసమయి బాలకిషన్, కోడూరి సత్యనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ఎస్ ఎల్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పాడె మోసినారు. అంత్యక్రియ ఖర్చులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపించడంతో మృతిని కుటుంబానికి పొన్నం సత్యం అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మండలంలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# భార్గవపురం వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడిగా మురళీధర్ స్వామి



హుస్నాబాద్, జనత న్యూస్:సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ (భార్గవపురం) విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పట్టణ అధ్యక్షుడిగా వరయోగుల మురళీధర్ స్వామి ఎన్నికయ్యారు. ఈ మేరకు వీహెచ్‌పీ జిల్లా సహ కార్యదర్శి ఒగ్గోజు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు వీహెచ్‌పీ నాయకులకు మురళీధర్ స్వామి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఈ పదవికి పూర్తి న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణ వీహెచ్‌పీ నూతన కమిటీని కూడా ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గందె చంద్రమౌళి, కొండ్ర రమాదేవి, కార్యదర్శిగా రాధారపు మహేందర్, సహ కార్యదర్శులుగా కిషన్ చారి, వంశీకృష్ణ, కోశాధికారిగా పరమేశ్వర్, సంఘటన కార్యదర్శిగా అభిలాష్ ఎన్నికయ్యారు.

# సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: జడ్జి ప్రమిద



హుస్నాబాద్,జనత న్యూస్:రాబోయే సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఈ. ప్రమిద కోరారు. లోక్ అదాలత్ నిర్వహణపై సోమవారం కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులు, న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి ప్రమిద మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా, అత్యంత వేగంగా కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలకు సామరస్యపూర్వకంగా ముగింపు పలికేందుకు ఇది చక్కటి వేదిక అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో హుస్నాబాద్, బెజ్జంకి ఎస్ఐలు పి. లక్ష్మారెడ్డి, తిరుపతి, కోహెడ ఏఎస్ఐ మొగిలి నాయక్, న్యాయవాదులు బాకం సంపత్ కుమార్, కన్నోజు రామకృష్ణ, చిత్తారి హనుమయ్య, జుమ్మల్ నాయక్, జే. కిరణ్ కుమార్, సుంకే రాజశేఖర్, దీకొండ ప్రవీణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు పొడిగింపు

## హుస్నాబాద్ - కొత్తపల్లి రోడ్డు విస్తరణపై విచారణ

హుస్నాబాద్,జనత న్యూస్: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి నుంచి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వరకు చేపడుతున్న నాలుగు వరుసల రహదారి విస్తరణ విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రహదారి విస్తరణలో భాగంగా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఇళ్లు కోల్పోతున్న బాధితులు వేసిన రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, స్టేటస్‌కో ఉత్తర్వులను పొడిగించింది.గతంలో ఇచ్చిన స్టేటస్‌కో ఉత్తర్వుల గడువు ముగియడంతో కేసు విచారణకు రాగా, కీలక రెస్పాండెంట్లయిన రోడ్లు-భవనాల శాఖ (=ఉదీ) అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు కోర్టుకు హాజరుకాలేదు. దీంతో రెస్పాండెంట్లు సెప్టెంబరు 24లోగా కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద ఆదేశించారు.అదేవిధంగా బాధితుల పక్షాన సెప్టెంబరు 30 వరకు స్టేటస్‌కో ఉత్తర్వులను పొడిగిస్తూ తీర్పునిచ్చారు. రహదారి విస్తరణపై హైకోర్టు స్టేటస్‌కోను పొడిగించడం జరిగింది.

# మైనర్ డ్రైవింగ్ ప్రాణాంతకం

**విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్రిన్ సిద్ధిఖీ**



హుస్నాబాద్,జనత న్యూస్: విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై సరైన అవగాహన పెంపొందించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని సిద్దిపేట జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్రిన్ సిద్ధిఖీ స్పష్టం చేశారు. స్థానిక హుస్నాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు సహకరించిన ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, రోడ్డు భద్రతా నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల బారిన పడకుండా ఉంటామని తెలిపారు. స్టేట్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు, ఎస్ఐ ధనరాజ్ మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్ వల్ల అనేక మంది విద్యార్థులు అకాల మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే మైనర్ డ్రైవింగ్ కేసుల్లో తెలంగాణ 7వ స్థానంలో ఉండటం ఆందోళనకరమని, తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.జిల్లా రవాణా శాఖ అధికారి యోగేశ్వర్ సింగ్ జాదవ్ మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్‌పై కేసు నమోదైతే చట్టపరమైన నిబంధనల ప్రకారం సదరు వ్యక్తికి 25 ఏళ్లు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందే అర్హత ఉండదని హెచ్చరించారు. ఎంఈఓ బండారి మనీలా మాట్లాడుతూ, విద్యార్థుల సురక్షిత భవిష్యత్తు కోసం రవాణా శాఖ చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలల ప్రాంగణాల వద్ద రోడ్డు భద్రతా బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు శృతి, వైష్ణవి, మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీ ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, బీడీ కార్మికుల నుంచి చేయూత పింఛన్ల దరఖాస్తులు స్వీకరించాలి

## సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్



బెజ్జంకి టౌన్, ఆగస్టు 22 (జనతా న్యూస్): చేయూత కొత్త పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియలో వృద్ధులు, బీడీ కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సీపీఎం బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బెజ్జంకి మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కొత్త పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియలో పేద వర్గాలకు చెందిన అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులు దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం దరఖాస్తులు స్వీకరించకపోవడం వల్ల పేదలు ప్రభుత్వ సాయానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేలా పోర్టల్‌లో, ఆన్‌లైన్ విధానంలో తక్షణమే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 31తో ముగియనున్న దరఖాస్తుల గడువును పొడిగించడంతో పాటు, అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని కోరారు. ఎన్నికల హామీల మేరకు పింఛన్ల మొత్తాన్ని పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం పాల్గొన్నారు.

# సురవరం స్మృతి గీతం ఆవిష్కరణ

## ఘనంగా సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి




హుస్నాబాద్, జనత న్యూస్: సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా రూపొందించిన స్మృతి గీతాన్ని పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శనివారం ఆవిష్కరించారు. కరీంనగర్‌లోని జిల్లా సిపిఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఎస్.కె.మీరా రచించిన ఈ పాటకు గడిపె మల్లేశ్ సంగీతం అందించి గానం చేశారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవరచుకుని ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని కొనియాడారు. ప్రపంచ దేశాల పరిపాలన, ప్రజా జీవన విధానాలపై అధ్యయనం చేస్తూ దేశంలో జరిగే పరిణామాలను ప్రజలకు వివరిస్తూ అపర మేధావిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.ప్రజల కోసం త్యాగాలు చేసిన నాయకులను గుర్తుంచుకుంటూ కవులు, కళాకారులు రాసే పాటలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా పాటను రచించిన ఎస్.కె.మీరా, గానం చేసిన గడిపె మల్లేశ్‌లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దేల సమ్మయ్య, పార్టీ నాయకులు మేగిలిపాలెం సదానందం, పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతురాలి కుటుంబానికి పరామర్శ



బెజ్జంకి టౌన్, ఆగస్టు 22 (జనతా న్యూస్): బెజ్జంకి మండలం గుండారం గ్రామానికి చెందిన ఎలుకంటి మహేందర్‌రెడ్డి నానమ్మ అకాల మరణం విషయం తెలుసుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, ఎలుక దేవయ్య, అమరేందర్‌రెడ్డి, ఎలుకంటి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా గోలి వినోద్ కుమార్



కరీంనగర్, ఆగస్టు 22 (జనతా న్యూస్): అఖిల భారత పద్మశాలి సంఘం అధికారిక, వృత్తినిపుణుల విభాగం ఉపాధ్యక్షుడిగా కరీంనగర్‌కు చెందిన గోలి వినోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు, వృత్తినిపుణులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, ఉద్యోగ విభాగం అధ్యక్షులు తిరందాస్ యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. గోలి వినోద్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైనందుకు పద్మశాలి సంఘం నాయకులు వాసాల రమేష్, ఇప్పనపల్లి సాంబయ్య, స్వర్గం మల్లేశం, మెతుకు సత్యం, గడ్డం శ్రీరాములు, వోడ్నాల కృష్ణహరి, గుడిమల్ల శ్రీకాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# మోత్కుపల్లి అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

## త్వరలో గౌరవెల్లి కాలువల పనులు ప్రారంభం: మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా, ఆగస్టు 22 (జనతా న్యూస్): మోత్కుపల్లి గ్రామ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు సాగాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్కన్నపేట మండలం మోత్కుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి పశువులకు చికిత్స అందించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.

### గౌరవెల్లి కాలువల పనులు త్వరలో

గౌరవెల్లి ప్రాజెక్టుకు సుప్రీంకోర్టులో అనుకూల నిర్ణయం రావడంతో కాలువల పనులకు మార్గం సుగమమైందని మంత్రి తెలిపారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కాలువల పనులు ప్రారంభిస్తామని చెప్పారు. భూసేకరణకు మోత్కుపల్లి ప్రజలు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కట్కూరు ఎక్స్‌రోడ్డు నుంచి మోత్కుపల్లి వరకు రహదారి నిర్మాణానికి రూ.21 కోట్లు మంజూరు చేశామని, ఈ మార్గంలో వంతెన నిర్మాణానికి కూడా అనుమతి లభించిందని పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

మోత్కుపల్లిలో 144 మందికి పింఛన్లు అందుతున్నాయని, ఎనిమిది ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. 167 కుటుంబాలకు గృహజ్యోతి, 183 కుటుంబాలకు మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ ద్వారా ప్రయోజనం కలిగిందన్నారు. 565 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.70.83 లక్షలు అందాయని తెలిపారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, మిషన్ భగీరథ నీటి సరఫరా, వీఓ భవనం, గ్రామపంచాయతీ భవనం, పాఠశాల భవనం, స్మశానవాటిక రహదారి తదితర సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు ప్రకటించారు.

ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకుని వర్షపు నీటిని సంరక్షించాలని ప్రజలకు సూచించారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని రైతులను కోరారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు సమస్యలపై అధికారులకు ఫోన్ చేసినప్పుడు స్పందించాల్సిందేనని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ మధు-సూదన్, గ్రామ సర్పంచ్ ఎల్పుకొండ కొమురవ్వ రవీందర్, వివిధ శాఖల అధికారులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చౌటపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాదే: మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా, ఆగస్టు 22 (జనతా న్యూస్): చౌటపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో నిర్వహించిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, రూ.60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, కల్వర్టును ప్రారంభించారు. గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చౌటపల్లిలో 301 మందికి పింఛన్లు అందుతున్నాయని, 18 ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, రైతుభరోసా, రైతుబీమా, మహిళా సంఘాలకు రుణాలు తదితర పథకాల ద్వారా గ్రామ ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. గత ఏడాది కాలంలో గ్రామానికి రూ.1.10 కోట్ల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

### గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తా

గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతానని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో కేసు పరిష్కారం కావడంతో ప్రాజెక్టు పనులకు మార్గం సుగమమైందన్నారు. కాలువలకు సంబంధించిన భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలో కాలువల పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

"గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాది. ప్రాజెక్టు పూర్తి చేయకపోతే నేను ఓట్లు అడగను" అని మంత్రి పేర్కొన్నారు.

### రైతులకు, గ్రామానికి ప్రాధాన్యత

ఇండస్ట్రియల్ కారిడార్ కోసం చౌటపల్లి రైతులు భూములు ఇచ్చినందున గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భూములు ఇచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం అభినందనీయమని, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, వంతెన, పాఠశాల, అంగన్వాడీ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

### నీటి సంరక్షణకు ప్రాధాన్యం

ప్రతి ఇంటా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 31 వరకు కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సౌర విద్యుత్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ మధుసూదన్, సర్పంచ్ పత్తిపాక లావణ్య త్రిమూర్తి, ఉపసర్పంచ్ పులి కాశి రమేష్, అధికారులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తుకు సుకన్య ఖాతాలతో ఆర్థిక భరోసా



బెజ్జంకి టౌన్, ఆగస్టు 22 (జనతా న్యూస్): బాలికల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించే సుకన్య సమృద్ధి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బెజ్జంకి గ్రామ సర్పంచ్ పెద్దన్న సూచించారు. శనివారం బెజ్జంకి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, బెజ్జంకి పోస్టాఫీస్ సహకారంతో సుకన్య ఖాతాల ప్రారంభ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆడపిల్లల విద్య, భవిష్యత్తు అవసరాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దన్న, ఐలెన్ శ్రీనివాసరెడ్డి 20 మంది బాలికల సుకన్య ఖాతాలకు నగదు జమ చేశారు. బాలికలు ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్ శ్రీవాత్సవ్, జిల్లా ప్రతినిధి ఎన్కంటి పద్మ, వార్డు సభ్యుడు రమేష్, అంగన్‌వాడీ టీచర్లు భూదేవి, జయ, కనకలక్ష్మి, బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు



బెజ్జంకి టౌన్, ఆగస్టు 22 (జనతా న్యూస్): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం బెజ్జంకి మండల కేంద్రంలోని పీఏసీఎస్ భవనంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి, గన్నేరువరం, ఇల్లంతకుంట మండలాలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి ఏజెంట్ సూపర్‌వైజర్లకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గ బూత్ స్థాయి ఏజెంట్ సమన్వయకర్త కొండల్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి బండారి రమేష్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ప్రక్రియపై సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి గ్రామాల అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని లింగాల శ్రీనివాస్ కోరారు.

# కోర్టు కేసుల పురోగతిపై సీపీ సమీక్ష

## సమన్లు, వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి



కరీంనగర్, ఆగస్టు 22 (జనతా న్యూస్): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కోర్టు డ్యూటీ అధికారులతో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్టు విధులు, పెండింగ్ కేసులు, సమన్లు, వారెంట్ల అమలు, పెండింగ్ ట్రయల్ కేసుల పురోగతిపై ఆయన సమగ్రంగా సమీక్షించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, వారెంట్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. సమన్లు, వారెంట్ల అమలుతో పాటు ఈ-పెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. వారెంట్ల అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్ ద్వారా చట్టబద్ధంగా లభించే సమాచారాన్ని అవసరమైన సందర్భాల్లో ఉపయోగించుకోవాలని సూచించారు.

### లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టి

త్వరలో నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో పరిష్కరించదగిన కేసులను ముందుగానే గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని గౌష్ ఆలం సూచించారు. అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కోర్టు డ్యూటీ సిబ్బంది, దర్యాప్తు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కోర్టు విధుల్లో సమర్థత, ఖచ్చితత్వం, సమయపాలన పాటించాలని, కేసులకు సంబంధించిన సమాచారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీపీ ఆదేశించారు.

# చొప్పదండి పోలీస్‌స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ

## పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు




కరీంనగర్, ఆగస్టు 22 (జనతా న్యూస్): కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం చొప్పదండి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలపై ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, నమోదైన కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సీపీ సూచించారు. సీసీటీఎన్ఎస్--2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ--సమన్లు, టీఎస్--కాప్, మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ, ఈ--సాక్ష్య, టెక్ డేటమ్, ఐరాడ్, దర్పణ్, సీఈఐఆర్, సైబర్ నేరాల సాఫ్ట్‌వేర్, కాల్ డేటా రికార్డులు తదితర సాంకేతిక వ్యవస్థలను విధుల్లో సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. అనంతరం ఎఫ్ఐఆర్ సూచికను పరిశీలించిన కమిషనర్ పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. కేసులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నమోదైన సైబర్ నేరాల వివరాలను పరిశీలిస్తూ ప్రజలకు పోలీసుల అందుబాటు మరింత పెంచేలా కనిపించే పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చొప్పదండి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలను విభాగాలు, ఉప విభాగాలుగా విభజించి ప్రతి ప్రాంతానికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలని, వారి కదలికలను పర్యవేక్షిస్తూ ప్రతి నెలా తాజా సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. స్టేషన్‌కు కేటాయించిన సామగ్రిని పరిశీలించిన సీపీ, బ్లూ కోల్ట్స్ సిబ్బంది పోర్టబుల్ వేలిముద్ర పరికరాన్ని వినియోగిస్తున్న తీరును కూడా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సై నరేష్ రెడ్డితో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com